"జీవిత సత్యాలు"

కష్టాలు వచ్చినప్పుడు కాలాన్ని తిట్టకు.
"నాకే ఎందుకు ఇలా జరుగుతోంది?"
అని అనుకోవద్దు.
ఒక్క మాట గుర్తుంచుకో —
కాలం పోటీ ఇస్తుంది బలమైన ఆటగాడికే,
చేతగాని వాళ్లకి కాదు.
అందుకే భయపడకు... ఆడి చూపించు!
గెలుపు మరింత గొప్పగా ఉంటుంది.

..........

DD9 వార్త
తెలుగు దినపత్రిక

# రూ.450 కోట్లతో ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్

త్వరలోనే ప్రధాని మోదీ భూమి పూజ
490 ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేశాం
8 మంది ఎంపీలు ఏం చేశారని అడుగుతున్నారు
వారి చెంప చెళ్లుమనిపించేలా అభివృద్ధి
కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, (డిడి9 వార్త): రాష్ట్రంలో రూ.450 కోట్లతో ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ పనులను ప్రారంభిస్తామని, త్వరలోనే ప్రధాని మోదీ భూమి పూజ ..మిగతా 2లో



సంపుటి : 01 సంచిక : 196 హైదరాబాద్, మార్చి, శుక్రవారం 06, 2026 పేజీలు : 06 వెల : 3.00

# ఫుడ్ డెలివరీ రంగంలోకి ర్యాపిడో

'ఓన్‌లీ' పేరుతో మార్కెట్‌లోకి ఎంట్రీ
కమీషన్ లేకుండానే సేవలకు హామీ
స్విగ్గీ, జొమాటోలకు గట్టి పోటీ
బెంగళూరులో
పూర్తి స్థాయిలో ప్రారంభం
త్వరలో దేశ వ్యాప్తంగా విస్తరణ




02

# డ్వాక్రా మహిళలకు హెల్త్ క్యాంపులు

తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం
మహిళా దినోత్సవం రోజు ప్రారంభం
మార్చి 8న కార్యక్రమానికి శ్రీకారం
ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలు
46 లక్షల మహిళలకు ప్రయోజనం



02




# టోలీచౌకిలో విషాదం

కూలిన కొత్త భవనం గోడ
గోవా కర్రలపై పడడంతో
కిందపడ్డ నలుగురు కూలీలు
ఇద్దరు అక్కడికక్కడే మృతి
మిగిలిన ఇద్దరికీ తీవ్ర గాయాలు
భవనం యజమాని,
కాంట్రాక్టర్‌పై కేసులు

హైదరాబాద్, (డిడి9 వార్త): టోలీచౌకిలో ప్రమాదం జరిగింది. కొత్తగా కడుతున్న భవనం ఏడో అంతస్తులో ఎలివేషన్ పనులు చేస్తుండగా గోవా కర్రలు విరిగిపోయాయి. దాంతో పని చేస్తున్న నలుగురు కూలీలు కింద పడ్డారు. ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. వారి పరిస్థితి కూడా విషమంగా

# మూసీ సుందరీకరణ పేరుతో భారీ స్కాం

సీఎం రేవంత్‌పై కేటీఆర్
సంచలన ఆరోపణలు
ఇండ్లు కూల్చి రోడ్డుపాలు
చేశారని విమర్శలు
నాగోల్ మూసీ పరివాహక
ప్రాంతంలో పర్యటన
బీఆర్ఎస్ నేతలతో కలిసి
ఇండ్ల పరిశీలన
గత ప్రభుత్వంలో చేసిన
పనులపై వివరణ
ఇండ్లు కూల్చాల్సిన
అవసరం లేదని వెల్లడి
ప్రభుత్వం తీరు
మార్చుకోవాలని సూచనలు



హైదరాబాద్, (డిడి9 వార్త): మూసీ నది సుందరీకరణ పేరుతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ అవినీతికి తెరతీసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల ఇండ్లు కూల్చి, వారిని రోడ్డున పడేసి ప్రాజెక్టుల పేరుతో డబ్బు దోచుకునే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. నాగోల్‌లోని మూసీ పరివాహక ప్రాంతాన్ని గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మూసీ నది అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రణాళికాబద్ధంగా పనిచేసిందని కేటీఆర్ తెలిపారు. నదిలోకి చేరుతున్న మురుగు నీటిని శుద్ధి ..మిగతా 3లో



# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్, (డిడి9 వార్త): తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ..మిగతా 2లో



03

# కవిత నోట జై ఆంధ్ర నినాదం..

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి
దర్శనానికి వచ్చిన కవిత
రేణిగుంట విమానాశ్రయంలో
జై ఆంధ్ర అంటూ నినాదం
కొత్త పార్టీపై
తిరుపతిలో కీలక వ్యాఖ్యలు
తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు
ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య

హైదరాబాద్, (డిడి9 వార్త): తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ..మిగతా 3లో



# శాంతితోనే సమస్యలకు పరిష్కారం

సైనిక చర్యలతో తాత్కాలిక ఫలితాలే
ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడి
ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్‌తో భేటీ
పెరుగుతున్న యుద్ధాలపై తీవ్ర ఆందోళన
ప్రపంచ శాంతికి దేశాలు
కృషి చేయాలని పిలుపు
భారత్-ఫిన్లాండ్
ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం



03

# ఇరాన్ యుద్ధనౌక ఘటనపై కేంద్రం మౌనం

ప్రధాని మోడీపై
రాహుల్ గాంధీ విమర్శలు
విశాఖలో సైనిక కార్యక్రమాల
కోసం వచ్చిన నౌక
తిరిగి ఇరాన్ వెళ్తుండగా దుర్ఘటన
నౌకను ముంచేసిన
అమెరికా సబ్ మెరైన్
మోడీ మాట్లాడకపోవడం
బాధాకరమన్న రాహుల్
ఘర్షణలు భారత్‌పై ప్రభావం
చూపుతాయని ఆందోళన



02


# రాజ్యసభకు వెళ్తున్నా



కానీ బీహార్‌ను వదిలిపెట్టను
ఉభయసభల్లో సభ్యుడిగా
ఉండాలనేది నా కోరిక
రెండు దశాబ్దాలుగా ప్రజలు
నాకు మద్దతు ఇచ్చారు
కొత్త ప్రభుత్వంతోనూ
నా బంధం కొనసాగిస్తాను
బీహార్ ముఖ్యమంత్రి నితీశ్
కుమార్ ఎమోషనల్ పోస్ట్

పాట్నా, (డిడి9 వార్త): జనతా దళ్ (యునైటెడ్) అధ్యక్షుడు, బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ త్వరలో రాజ్యసభకు వెళ్ళనున్నట్లు తన స్వయంగా సోషల్ మీడియా పోస్టులో ధృవీకరించారు. ఈ ప్రకటనతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారని స్పష్టమైంది.నీతీశ్ కుమార్ తన పోస్టులో తెలిపారు, "రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి, మద్దతు ఇచ్చారు. అంకితభావంతో నా విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బీహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితాన్ని ప్రారంభించినప్పటి నుంచే ఒక కోరిక ఉండేది. రాష్ట్ర స్థాయిలో ..మిగతా 2లో

# రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి



సింఘ్వీ రెండోసారి పెద్దల సభకు
రేవంత్ అనుచరుడు వేంకు
దక్కనున్న కీలక పదవి
పోటీలో లేని బీఆర్ఎస్ పార్టీ
ఇద్దరు ఎన్నిక
ఏకగ్రీవమయ్యే అవకాశం

హైదరాబాద్, (డిడి9 వార్త): తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. కాంగ్రెస్ తరఫున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల పెద్ద ఎత్తున హాజరుగా అభ్యర్థులను అభినందించారు. ఇప్పటి వరకు సిట్టింగ్ ఎంపీగా ..మిగతా 3లో




# ఫుడ్ డెలివరీ రంగంలోకి ర్యాపిడో

- 'ఓన్‌లీ' పేరుతో మార్కెట్‌లోకి ఎంట్రీ
- కమీషన్ లేకుండానే సేవలకు హామీ
- స్విగ్గీ, జొమాటోలకు గట్ట పోటీ
- బెంగళూరులో పూర్తి స్థాయిలో ప్రారంభం
- త్వరలో దేశ వ్యాప్తంగా విస్తరణ

**బెంగళూరు, (డిడి9 వార్త):**

దేశీయ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లో కొత్త పోటీ ప్రారంభమైంది. బైక్ ట్యాక్సీ, రైడ్ షేరింగ్ సేవలతో గుర్తింపు పొందిన ర్యాపిడో ఇప్పుడు ఆహార సరఫరా రంగంలోకి అడుగు పెట్టింది. 'ఓన్‌లీ' పేరుతో కొత్త ఫుడ్ డెలివరీ యాప్‌ను అధికారికంగా ప్రారంభించింది. రెస్టారెంట్ల నుంచి ఎలాంటి కమీషన్ వసూలు చేయబోమని ప్రకటించడం ఈ యాప్ ప్రత్యేకతగా నిలుస్తోంది.

**ముందుగా బెంగళూరులో ప్రారంభం**

ఈ కొత్త యాప్ సేవలు తొలి దశలో బెంగళూరు నగరంలో అందుబాటులోకి వచ్చాయి. గత ఏడాది ఆగస్టులో పైలట్ ప్రాజెక్ట్‌గా కొన్ని ప్రాంతాల్లో ప్రారంభించిన సేవలను ఇప్పుడు నగరమంతా విస్తరించినట్లు సంస్థ తెలిపింది. కోరమంగల, హెచ్‌ఎస్‌ఆర్ లేఔట్, బీటీఎం లేఔట్ వంటి ప్రాంతాల్లో ప్రారంభమైన సేవలు ప్రస్తుతం విస్తృతంగా అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించింది.

**జొమాటో, స్విగ్గీకి కొత్త సవాలు**

ఇప్పటికే దేశీయ ఫుడ్ డెలివరీ రంగంలో జొమాటో, స్విగ్గీ సంస్థలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. రోజుకు లక్షలాది మంది వినియోగదారులు ఈ యాప్స్ ద్వారా ఆహారం ఆర్డర్ చేస్తున్నారు. మరికొన్ని యాప్స్ మార్కెట్‌లో ఉన్నప్పటికీ గట్టి పోటీ ఇవ్వలేకపోయాయి. ఈ నేపథ్యంలో ర్యాపిడో ప్రవేశం మార్కెట్‌లో కొత్త సమీకరణాలకు దారితీయవచ్చని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.

**కమీషన్ లేదు.. పారదర్శక ఛార్జీలు**

'ఓన్‌లీ' యాప్ ప్రత్యేకత ఏమిటంటే, రెస్టారెంట్లపై కమీషన్ భారం ఉండదని సంస్థ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఇతర యాప్స్ ద్వారా ఆర్డర్లు వస్తే రెస్టారెంట్లు గణనీయమైన కమీషన్ చెల్లించాల్సి వస్తోంది. దీనివల్ల మెనూ ధరలు పెరగడం, వినియోగదారులపై అదనపు భారం పడటం జరుగుతుందని రెస్టారెంట్ యజమానులు గతంలో పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యకు పరిష్కారంగా 'రెస్టారెంట్ ఫస్ట్' మోడల్‌ను అమలు చేస్తున్నట్లు ర్యాపిడో తెలిపింది. రెస్టారెంట్ల నుంచి కమీషన్ తీసుకోకుండా, వినియోగదారుల నుంచి కేవలం డెలివరీ ఛార్జీ మాత్రమే వసూలు చేస్తామని పేర్కొంది. ప్లాట్‌ఫామ్ ఫీజులు, అదనపు సర్వీస్ ఛార్జీలు ఉండవని వెల్లడించింది.

**ధరల్లో పారదర్శకత**

వినియోగదారులు ఆర్డర్ చేసే ఆహారం ధర ఎంతైతే అదే చూపిస్తామని, అదనంగా మెనూ ధరలను పెంచే విధానం ఉండదని సంస్థ తెలిపింది. వినియోగదారులు చెల్లించాల్సింది కేవలం ఆహారం ధర మరియు డెలివరీ రుసుము మాత్రమేనని స్పష్టం చేసింది. ధరల్లో స్పష్టత, నిజాయతీకి ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించింది.

**మార్కెట్ విస్తరణపై దృష్టి**

దేశంలో ఫుడ్ ఆర్డర్ సంస్కృతి వేగంగా పెరుగుతోంది. ఇది మెట్రో నగరాలకే పరిమితం కాకుండా టియర్2, టియర్3 నగరాలకు కూడా విస్తరించింది. ఉద్యోగాల బిజీ షెడ్యూల్, సులభమైన డిజిటల్ చెల్లింపులు, విస్తృత ఎంపికలు - ఇవన్నీ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీకి డిమాండ్ పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ఓన్‌లీ' ద్వారా దీర్ఘకాలిక వ్యూహంతో మార్కెట్‌లో స్థిరపడాలని ర్యాపిడో యోచిస్తోంది. బెంగళూరులో సేవలు స్థిరపడిన తర్వాత ఇతర ప్రధాన నగరాలకు విస్తరించే అవకాశముందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**సంస్థ వ్యవస్థాపకుడి స్పందన**

ర్యాపిడో, ఓన్‌లీ యాప్స్ వ్యవస్థాపకుడు అరవింద్ సంకా మాట్లాడుతూ, భారతీయ వినియోగదారుల అలవాట్లు వేగంగా మారుతున్నాయని తెలిపారు. ఫుడ్ ఆర్డర్ చేయడం ఇప్పుడు రోజు వారీ జీవన విధానంలో భాగమైపోయిందని పేర్కొన్నారు. ఈ రంగంలో పారదర్శకత, నిబద్ధత, రెస్టారెంట్లకు మద్దతు వంటి అంశాలు కీలకమని అన్నారు. రెస్టారెంట్లు మరియు వినియోగదారుల మధ్య సమతుల్యత సాధించడమే లక్ష్యమని తెలిపారు. ఎక్కువ మందికి సరైన ప్రత్యామ్నాయంగా 'ఓన్‌లీ' నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

**వ్యాపార వర్గాల అంచనాలు**

ర్యాపిడో ఇప్పటికే రైడ్ హైలింగ్ రంగంలో విస్తృత నెట్‌వర్క్ కలిగి ఉంది. అదే డెలివరీ భాగస్వామ్యాన్ని ఫుడ్ సర్వీసులకు ఉపయోగించుకునే అవకాశముంది. తక్కువ ఛార్జీలతో వినియోగదారులను ఆకర్షిస్తే మార్కెట్‌లో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, ఫుడ్ డెలివరీ రంగం ఇప్పటికే భారీ పెట్టుబడులు, డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లతో పోటీభరితంగా ఉంది. ఈ పరిస్థితుల్లో కొత్తగా ప్రవేశించిన యాప్ ఎంతవరకు స్థిరపడుతుందన్నది చూడాలి.ర్యాపిడో 'ఓన్‌లీ' యాప్‌తో ఫుడ్ డెలివరీ రంగంలోకి రావడం గమనార్హం. రెస్టారెంట్లకు కమీషన్ రహిత మోడల్, వినియోగదారులకు పారదర్శక ధరలు - ఇవి మార్కెట్‌లో కొత్త దిశ చూపుతాయా లేదా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది. బెంగళూరులో ప్రారంభమైన ఈ ప్రయోగం దేశవ్యాప్తంగా విస్తరించాలంటే వినియోగదారుల విశ్వాసం గెలుచుకోవడం కీలకం.

# డ్వాక్రా మహిళలకు హెల్త్ క్యాంపులు

- తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం
- మహిళా దినోత్సవం రోజు ప్రారంభం
- మార్చి 8న కార్యక్రమానికి శ్రీకారం
- ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలు
- 46 లక్షల మహిళలకు ప్రయోజనం

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో ముఖ్య నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలుగా (డ్వాక్రా సంఘాలు) పనిచేస్తున్న మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

రాష్ట్రంలోని సుమారు 46 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం కలగనుంది. ఈ పథకం కింద మహిళలకు మొత్తం 30 రకాల అత్యవసర వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను తెలంగాణ డయాగ్నోస్టిక్ కేంద్రాల సహకారంతో నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని దశల వారీగా అమలు చేస్తూ రాబోయే ఆరు నెలల్లో అన్ని పరీక్షలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.మహిళల ఆరోగ్య పరిస్థితిపై స్పష్టమైన అవగాహన పొందడం, ముందుగానే వ్యాధులను గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు తమ ఆరోగ్యంపై పెద్దగా శ్రద్ధ చూపలేకపోవడం వల్ల అనేక వ్యాధులు ఆలస్యంగా బయటపడుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. అందుకే వారికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళకు శాశ్వత డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కూడా రూపొందించనున్నారు. ఈ డిజిటల్ ఆరోగ్య ప్రొఫైల్‌లో మహిళల ఆరోగ్య వివరాలు నమోదు చేసి భవిష్యత్తులో చికిత్సకు ఉపయోగపడే విధంగా భద్రపరుస్తారు. తద్వారా ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు వైద్యులు త్వరగా సరైన చికిత్స అందించే అవకాశం ఉంటుంది.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం మూడు విడతల ప్రణాళికను సిద్ధం చేసింది. మొదటి విడతలో ప్రతి జిల్లాలో ఐదు ముఖ్య మండలాలను ఎంపిక చేసి అక్కడి మహిళలకు ముందుగా పరీక్షలు నిర్వహిస్తారు. ఈ దశలో కార్యక్రమం అమలు విధానం, అవసరమైన ఏర్పాట్లను సమీక్షించి మరింత మెరుగుపరుస్తారు.

రెండో విడతలో ప్రతి జిల్లాలో మరో పది మండలాలను చేర్చి కార్యక్రమాన్ని విస్తరిస్తారు. చివరి విడతలో రాష్ట్రంలోని మిగిలిన అన్ని మండలాల్లోని మహిళలకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కార్యక్రమాన్ని పూర్తిచేస్తారు. ఇలా దశల వారీగా అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి డ్వాక్రా మహిళకు ఆరోగ్య పరీక్షలు అందేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది.మహిళల ఆరోగ్యంతో పాటు చిన్నారుల ఆరోగ్యంపై కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలో మార్చి 6 నుంచి మార్చి 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు.

ఈ పరీక్షల ద్వారా ముఖ్యంగా విద్యార్థుల్లో రక్తహీనత (అనీమియా) సమస్యను గుర్తించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టనున్నారు. ప్రస్తుతం పిల్లల్లో రక్తహీనత సమస్య పెరుగుతున్న నేపథ్యంలో దీనిని ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపడుతున్నారు. అవసరమైన వారికి ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం గురించి సూచనలు ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమాల అమలుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ చేపట్టాల్సిన



చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు రూపొందించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు.

ఈ యాక్షన్ ప్లాన్ ప్రకారం జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ఆరోగ్య కార్యక్రమాలను చేపట్టనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని సబ్ సెంటర్ల పరిధిలో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు చేపడతారు.అదే విధంగా డయాలసిస్ చికిత్స పొందుతున్న రోగుల కోసం ప్రత్యేక వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు నిర్వహించనున్నారు. దీని ద్వారా రోగుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించి అవసరమైన వైద్య సేవలు అందించనున్నారు. క్యాన్సర్ రోగులకు అందుతున్న సేవలను కూడా మరింత మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న డే కేర్ క్యాన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను విస్తరించనున్నారు. దీంతో క్యాన్సర్ రోగులు పెద్ద నగరాలకు వెళ్లకుండా సమీప ప్రాంతాల్లోనే చికిత్స పొందే అవకాశం ఉంటుంది. ఈ చర్యలు రోగులకు ఆర్థికంగా, శారీరకంగా కూడా ఉపశమనాన్ని కలిగిస్తాయని అధికారులు భావిస్తున్నారు.ఇక రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలను వడదెబ్బ నుంచి రక్షించే చర్యలు కూడా ప్రభుత్వం ప్రారంభించింది. ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు.

ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన అత్యవసర మందులు నిల్వ ఉంచాలని ఆదేశించారు. వడదెబ్బకు గురయ్యే అవకాశమున్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అలాగే ప్రజలకు తగిన జాగ్రత్తలు సూచిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో వైద్య సేవలను కూడా మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మే 16 నుంచి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను మరింత అభివృద్ధి చేసి పాలీ క్లీనిక్స్‌గా మార్చే ప్రక్రియ ప్రారంభించనున్నారు. దీని ద్వారా నగరాల్లో నివసించే ప్రజలకు విభిన్న వైద్య సేవలు ఒకేచోట అందుబాటులోకి వస్తాయి.

అదే సమయంలో పట్టణ బస్తీల్లో నివసించే ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువయ్యేలా మొబైల్ మెడికల్ వాహనాల ద్వారా వైద్య శిబిరాలను నిర్వహించనున్నారు. ఈ మొబైల్ వైద్య సేవల ద్వారా డాక్టర్లు, నర్సులు నేరుగా బస్తీలకు వెళ్లి ప్రజలకు చికిత్స అందిస్తారు. మొత్తంగా చూస్తే మహిళలు, చిన్నారులు, గ్రామీణ ప్రజలు, పట్టణ బస్తీల్లో నివసించే వారందరికీ సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేయడానికి సిద్ధమైంది. ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం రాష్ట్రంలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు కీలక అడుగుగా భావిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మహిళలు తమ ఆరోగ్య పరిస్థితిని ముందుగానే తెలుసుకుని అవసరమైన చికిత్స పొందే అవకాశం ఏర్పడనుంది.

# ఇరాన్ యుద్ధనౌక ఘటనపై కేంద్రం మౌనం

- ప్రధాని మోడీపై రాహుల్ గాంధీ విమర్శలు
- విశాఖలో సైనిక కార్యక్రమాల కోసం వచ్చిన నౌక
- తిరిగి ఇరాన్ వెళ్తుండగా దుర్ఘటన
- నౌకను ముంచేసిన అమెరికా సబ్ మెరైన్
- మోడీ మాట్లాడకపోవడం బాధాకరమన్న రాహుల్
- ఘర్షణలు భారత్‌పై ప్రభావం చూపుతాయని ఆందోళన

**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**

పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న సైనిక ఉద్రిక్తతలు క్రమంగా భారతదేశానికి సమీప ప్రాంతాలకు చేరుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచివేసిన ఘటనపై ఇప్పటివరకు భారత ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం పాటించడం ఆశ్చర్యకరమని ఆయన వ్యాఖ్యానించారు.

గురువారం సోషల్ మీడియాలో చేసిన పోస్టులో రాహుల్ గాంధీ ఈ అంశాన్ని ప్రస్తావించారు. శ్రీలంక సమీప సముద్ర ప్రాంతంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసిందని ఆయన తెలిపారు. ఆ యుద్ధనౌక విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన మిలన్ 2026 మరియు ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026 సైనిక విన్యాసాల్లో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నంలో జరిగిన ఆ సైనిక కార్యక్రమాల్లో పాల్గొన్న తర్వాత ఆ నౌక తిరిగి ఇరాన్‌కు వెళ్తుండగా మార్గమధ్యంలో అమెరికా దాడి జరిపినట్లు రాహుల్ గాంధీ వివరించారు. ఈ ఘటన చాలా తీవ్రమైనదని, అయినప్పటికీ భారత ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు.

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశం తరపున ధైర్యంగా మాట్లాడగల నాయకత్వం అవసరమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాల ఒత్తిడికి లోనై రాజీ పడుతున్నారని ఆయన విమర్శించారు. ఇరాన్‌కు చెందిన యుద్ధనౌకపై అమెరికా దాడి జరిగినప్పటికీ భారత ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. గల్ఫ్ ప్రాంతంలో పెరుగుతున్న సైనిక ఘర్షణలు భారత్‌కు కూడా ప్రభావం చూపే అవకాశముందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ముఖ్యంగా ముడి చమురు సరఫరాపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన చెప్పారు. భారత్‌కు అవసరమైన ముడి చమురులో 40 శాతానికి పైగా హార్ముజ్ జలసంధి మార్గం ద్వారా వస్తుందని ఆయన గుర్తు చేశారు. ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగితే చమురు సరఫరాలో అంతరాయం కలగవచ్చని అన్నారు.

ఈ పరిణామాలు ముడి చమురు మరియు సహజ వాయువు రంగాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం అనిశ్చితి పరిస్థితులు నెలకొన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయే రోజులు ప్రపంచానికి సవాళ్లతో నిండివుండే అవకాశముందని కూడా ఆయన అన్నారు. ఈ ఘటనపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా తీవ్రంగా స్పందించారు. భారత ప్రభుత్వం గతంలో ఎప్పుడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదని ఆయన విమర్శించారు. శ్రీలంక తీర ప్రాంతంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచివేసిన ఘటనపై ప్రధాని మోదీ స్పందించకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీపై అమెరికా చర్యలపై కూడా ప్రధాని స్పందించలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఇప్పుడు ఇరాన్ యుద్ధనౌక ఘటనపై కూడా మౌనం పాటించడం ఆశ్చర్యకరం కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన కూడా సోషల్ మీడియాలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జైరాం రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం భారత నౌకాదళం నిర్వహించే మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో ప్రారంభమయ్యాయి. అప్పటి



నుంచి ఈ కార్యక్రమం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో 13వసారి మిలన్ సైనిక విన్యాసాలను నిర్వహించారని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమాన్ని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా ప్రారంభించారని ఆయన తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన యుద్ధనౌకలు ఈ విన్యాసాల్లో పాల్గొన్నాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ సహా సుమారు 18 దేశాల యుద్ధనౌకలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయని ఆయన వెల్లడించారు. విశాఖపట్నంలో జరిగిన ఈ సైనిక విన్యాసాల అనంతరం ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌక తిరిగి స్వదేశానికి బయలుదేరిందని జైరాం రమేశ్ తెలిపారు. అయితే మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ఆ నౌకపై దాడి చేసి ముంచివేసిందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై భారత్ ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

ఈ అంశంపై మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ కూడా స్పందించారు. భారత్ ఆహ్వానం మేరకే ఇరాన్‌కు చెందిన ఆ యుద్ధనౌక మిలన్ 2026 సైనిక విన్యాసాలకు వచ్చిందని ఆయన తెలిపారు. అందువల్ల ఆ నౌకపై జరిగిన దాడి విషయంలో భారత్ స్పందించాల్సిన బాధ్యత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి సున్నితమైన అంశాన్ని పూర్తిగా విస్మరించడం సరైన విధానం కాదని కన్వల్ సిబ్బల్ పేర్కొన్నారు. భారత్ ఆహ్వానం లేకపోతే ఆ యుద్ధనౌక విశాఖపట్నానికి వచ్చేదే కాదని ఆయన చెప్పారు. ఆ నౌకను మన దేశం అతిథిగా ఆహ్వానించిందని గుర్తు చేశారు.

సైనిక విన్యాసాల్లో పాల్గొనేందుకు వచ్చినందున ఆ నౌకలోని ఇరాన్ సైనికులు ఆయుధాలు లేదా యుద్ధ సామగ్రి తీసుకుని రాలేదని ఆయన వివరించారు. అంతేకాకుండా ఆ ఇరాన్ నావికులు భారత రాష్ట్రపతి సమక్షంలో నిర్వహించిన పరేడ్‌లో కూడా పాల్గొన్నారని ఆయన చెప్పారు. మిలన్ సైనిక విన్యాసాల్లో పాల్గొనేందుకు చివరి నిమిషంలో అమెరికా రావడం లేదని ప్రకటించిందని కన్వల్ సిబ్బల్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు సమాచారం ఉన్నందువల్లే అమెరికా దాడి చేసి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

అమెరికా దాడి జరిగిన సమయంలో ఆ నౌక భారత్ నుంచి తిరిగి వెళ్తున్నదనే విషయాన్ని కూడా పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఈ దాడికి భారత్‌కు ఎలాంటి సంబంధం లేకపోయినా, మన దేశానికి అతిథులుగా వచ్చిన ఇరాన్ నావికులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నౌకాదళంపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ యుద్ధనౌక ఘటనపై కేంద్ర ప్రభుత్వం మౌనం పాటించడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో కేంద్రం స్పందించాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు అంతర్జాతీయ పరిస్థితులు కూడా ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో ఈ పరిణామాలు భారత్ విదేశాంగ విధానంపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

# రాజ్యసభకు వెళ్తున్నా

**మొదటిపేజీ తరువాయి**

రెండు చట్టసభలకు, పార్లమెంట్‌లో రెండు సభలకు ప్రాతినిధ్యం వహించాలని కోరుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ ఎంపీగా నా ప్రయాణాన్ని ప్రారంభించనున్నాను. కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా బీహార్‌తో నా బంధం కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను" అని పేర్కొన్నారు.

ఈ ప్రకటనతో బీహార్ రాజకీయ వాతావరణం మార్పునకు సిద్ధమవుతోంది. నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్ళడం వలన బీహార్‌లో కొత్త ముఖ్యమంత్రి రావాల్సి వస్తుంది. రాజకీయ వర్గాలు ఇప్పటికే చర్చలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో, బీహార్ ముఖ్యమంత్రి పదవికి బీజేపీకి అవకాశం దక్కవచ్చన్న వార్తలు కూడా వినిపిస్తున్నాయి. దేశవ్యాప్తంగా మార్చి 16న 37 రాజ్యసభ స్థానాల కోసం ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజే నీతీశ్ కుమార్ తన నామినేషన్ పత్రాలను సమర్పించనున్నట్లు తెలుస్తోంది.

బీహార్ కొత్త ముఖ్యమంత్రి పదవికి పలువురు నేతలు పోటీ పడుతున్నారు. ఈ జాబితాలో ముఖ్యంగా డిప్యూటీ ముఖ్యమంత్రి సామ్రాట్



చౌధరీ, విజయ్ కుమార్ సిన్హా, బీహార్ మంత్రి దిలీప్ జాయ్‌స్వాల్, బీజేపీ ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ వంటి పేర్లు వినిపిస్తున్నాయి. రాజకీయ వర్గాల ప్రకారం, పార్టీ మధ్య మరియు కేంద్ర సలహాలతో తుది ఎంపిక త్వరలోనే ప్రకటించబడవచ్చని అంచనా.

గమనించదగ్గ విషయం, నీతీశ్ కుమార్ చాలా కొద్ది నెలల క్రితం నాలుగోసారి బీహార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు మాత్రమే రాజ్యసభకు వెళ్ళడం నిర్ణయించడం, రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద మార్పుకు సూచికగా భావిస్తున్నారు. రాజకీయ విశ్లేషకులు ఈ నిర్ణయాన్ని జేడీయూ, బీజేపీ మధ్య సమన్వయానికి, బీహార్‌లో స్థిరమైన ప్రభుత్వం కోసం తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయంగా చూస్తున్నారు. ఇక కొత్త ముఖ్యమంత్రి ఎవరు అవుతారనే అంశం పై అన్ని కణాల్లో చర్చలు జరుగుతున్నాయి.

DD9 వార్త
DD9 Vartha
శుక్రవారం
06-03-2026
హైదరాబాద్

# శాంతితోనే సమస్యలకు పరిష్కారం

- సైనిక చర్యలతో తాత్కాలిక ఫలితాలే
- ప్రధాని నరేంద్ర మోడీ వెల్లడి
- ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్‌తో భేటీ
- పెరుగుతున్న యుద్ధాలపై తీవ్ర ఆందోళన
- ప్రపంచ శాంతికి దేశాలు కృషి చేయాలని పిలుపు
- భారత్–ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం



**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల మధ్య శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సైనిక చర్యలు తాత్కాలిక పరిణామాలు మాత్రమే తీసుకురాగలవని, కానీ శాశ్వత పరిష్కారం మాత్రం చర్చలు, రాజనీతితోనే సాధ్యమని ఆయన అన్నారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో కొనసాగుతున్న ఘర్షణలు ప్రపంచానికి ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశను ఎదుర్కొంటోందని ఆయన అన్నారు. అనేక ప్రాంతాల్లో యుద్ధాలు కొనసాగుతుండటంతో అంతర్జాతీయ స్థాయిలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో చట్టబద్ధ వ్యవస్థలు, సంభాషణ, రాజనీతిపై భారత్ మరియు ఫిన్లాండ్ విశ్వాసం ఉంచుతున్నాయని ఆయన వివరించారు.

ఏ సమస్యకైనా సైనిక ఘర్షణలు శాశ్వత పరిష్కారం కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం కావచ్చు, పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కావచ్చు, ఇవన్నీ వీలైనంత త్వరగా ముగియాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచంలో ఎక్కడైనా శాంతి స్థాపన కోసం జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడం వంటి సూత్రాల ఆధారంగా సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని ఆయన సూచించారు. ప్రపంచ శాంతి కోసం అన్ని దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉగ్రవాదం, ఘర్షణలు, భద్రతా సమస్యలను ఎదుర్కోవాలంటే అంతర్జాతీయ సహకారం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో ఎదుర్కోవడానికి దేశాలు ఒకే వేదికపై నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భారత్-ఫిన్లాండ్ సంబంధాల గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా సాంకేతిక రంగం, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో రెండు దేశాలు కలిసి ముందుకు సాగుతున్నాయని చెప్పారు. భవిష్యత్ సాంకేతిక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికమ్యూనికేషన్, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక రంగాల్లో భారత్ మరియు ఫిన్లాండ్ కలిసి పనిచేయనున్నాయని ప్రధాని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారం, ఆర్థిక సంబంధాలు మరింత బలపడతాయని ఆయన అన్నారు. ఈ రంగాల్లో సంయుక్త పరిశోధనలు, పెట్టుబడులు పెరగడం ద్వారా కొత్త అవకాశాలు సృష్టించబడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. వాణిజ్యం మరియు పెట్టుబడుల పరంగా కూడా రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత విస్తరించనున్నాయని ప్రధాని చెప్పారు. ఇప్పటికే ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా టెలికమ్యూనికేషన్ రంగంలో ఫిన్లాండ్ సంస్థల సహకారం ఎంతో ఉందని అన్నారు. నోకియా మొబైల్ ఫోన్లు మరియు టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను పరస్పరం అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఇంకా మౌలిక సదుపాయాల రంగంలో కూడా రెండు దేశాల భాగస్వామ్యం ఉందని ప్రధాని వివరించారు. జమ్ము కశ్మీర్‌లోని చెనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మాణంలో ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారం ఉందని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టు భారత్ ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించిందని అన్నారు.

అదేవిధంగా అసోంలో నుమాలిగఢ్ ప్రాంతంలో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే భారీ రిఫైనరీని కూడా భారత్ మరియు ఫిన్లాండ్ భాగస్వామ్యంతో నిర్మించామని ప్రధాని తెలిపారు. ఈ ప్రాజెక్టు గ్రీన్ టెక్నాలజీ రంగంలో రెండు దేశాల సహకారానికి మంచి ఉదాహరణగా నిలుస్తుందని ఆయన చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి ప్రాజెక్టులు భవిష్యత్‌లో మరింత పెరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణ మరియు సస్టైనబిలిటీ అంశాలపై కూడా రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని భారత్ మరియు ఫిన్లాండ్ సంయుక్తంగా నిర్వహించనున్నాయని చెప్పారు. ఈ ఫోరమ్ ద్వారా పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చలు జరుగుతాయని ఆయన అన్నారు. అలాగే కొత్త పెట్టుబడులు, ఆవిష్కరణలకు కూడా ఇది వేదికగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమని కూడా ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ సంస్థలు మారాల్సిన అవసరం ఉందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన సూచించారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ కూడా ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచ వ్యవస్థ ఒక కీలక మార్పు దశలో ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ దిశను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని ఫిన్లాండ్ మద్దతు ప్రకటించారు. ప్రపంచ రాజకీయాల్లో భారత్ కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో భద్రతా మండలిలో భారత్‌కు స్థానం కల్పించడం అవసరమని ఆయన అన్నారు. ఐక్యరాజ్యసమితి వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా ఇది దోహదపడుతుందని చెప్పారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం చాలా కాలంగా సాగుతోందని స్టబ్ పేర్కొన్నారు. ఈ యుద్ధానికి శాశ్వత పరిష్కారం ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ శాంతి కోసం అంతర్జాతీయ చట్టాలు మరియు సంభాషణ కీలకమని ఆయన చెప్పారు.

అదే సమయంలో భారత్ మరియు యూరోపియన్ యూనియన్ మధ్య సంబంధాలు మరింత బలపడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు పక్షాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీనివల్ల ఆర్థిక అభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఆయన చెప్పారు. ఫిన్లాండ్‌లో భారతీయుల సంఖ్య కూడా పెరుగుతోందని స్టబ్ వెల్లడించారు. ముఖ్యంగా హెల్సింకి మరియు ఎస్పో ప్రాంతాల్లో వేలాది మంది భారతీయులు నివసిస్తున్నారని చెప్పారు. ఈ ప్రజల సంబంధాలు రెండు దేశాల మధ్య సాంస్కృతిక మరియు ఆర్థిక అనుబంధాన్ని మరింత బలపరుస్తున్నాయని అన్నారు. సమావేశంలో ఒక సరదా సందర్భం కూడా చోటు చేసుకుంది. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఇటీవల ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో పాల్గొన్న విషయాన్ని ప్రధాని మోదీ ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన సరదాగా స్పందిస్తూ "మీలా ఉత్సాహవంతుడైన నాయకుడితో కలిసి ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే ట్రయాథ్లాన్‌ను భారత్-ఫిన్లాండ్ సంబంధాల్లో సాధిస్తాం" అని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణం మధ్య శాంతి, సంభాషణ మరియు రాజనీతికి ప్రాధాన్యం ఇస్తూ భారత్ తన స్థిరమైన వైఖరిని మరోసారి స్పష్టంగా వెల్లడించింది. అంతర్జాతీయ సమస్యలకు శాంతియుత మార్గాలే ఉత్తమ పరిష్కారం అనే సందేశాన్ని ప్రధాని మోదీ ఈ సమావేశం ద్వారా ప్రపంచానికి తెలియజేశారు.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

మొదటిపేజీ తరువాయి

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.

కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.



2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



# మూసీ సుందరీకరణ పేరుతో భారీ స్కాం



మొదటిపేజీ తరువాయి

చేసి స్వచ్ఛమైన ప్రవాహాన్ని కల్పించాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఇందులో భాగంగా దేశంలోనే అతిపెద్ద మురుగు నీటి శుద్ధి కేంద్రాల్లో ఒకటిగా నిలిచే నాగోల్ ఎస్‌టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) అభివృద్ధికి సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల వ్యయంతో ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల వల్ల ప్రజల ఇండ్లు కూల్చాల్సిన అవసరం రాలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎవరి భూములు కోల్పోకుండా మూసీ అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. 2023 డిసెంబర్ నాటికి మూసీ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా చేపట్టిన ఎఫ్‌టీపీ (ఫ్లడ్ ట్రీట్‌మెంట్ ప్రాజెక్టులు)లో సుమారు 85 శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అలాగే మూసీపై నిర్మించేందుకు 15 వంతెనలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం తెలిపారని తెలిపారు. ఇప్పటికే ప్రారంభించిన ఆ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ప్రణాళికల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణను బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్‌కు అప్పగించామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకెళ్లిందని, కానీ కాంగ్రెస్ పాలనలో విధ్వంసం మొదలైందని ఆయన విమర్శించారు. ఒక్క ఇటుకను కూడా పేర్చని నాయకులకు ప్రజల ఇళ్లు కూల్చే హక్కు లేదని ఆయన మండిపడ్డారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అసలు ఖర్చు సుమారు రూ.16 వేల కోట్లు మాత్రమే అవుతుందని కేటీఆర్ తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అదే ప్రాజెక్టును పదిరెట్లు పెంచి రూ.1.50 లక్షల కోట్ల భారీ ప్రాజెక్టుగా మార్చి పెద్ద స్థాయి స్కాంకు తెరతీసిందని ఆయన ఆరోపించారు. ఇది రాష్ట్ర ఖజానాపై భారీ భారం పడేలా చేస్తుందని అన్నారు. ఇటీవల హైడ్రా పేరిట జరుగుతున్న చర్యలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని అన్నారు. అక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లు కూల్చివేయడం సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ కొన్ని ప్రశ్నలు కూడా సంధించారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు కూడా ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉందని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ ఇల్లు కూల్చివేయడానికి ప్రభుత్వానికి ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

ప్రజల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడేసి ఏం సాధిస్తారని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహా పలువురు మంత్రుల ఇళ్లు కూడా బఫర్ జోన్‌ల్లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే సాధారణ ప్రజల ఇళ్లపై మాత్రమే చర్యలు తీసుకోవడం అన్యాయమని ఆయన అన్నారు. ఇటీవల మహబూబ్‌నగర్‌లో దివ్యాంగుల ఇళ్లను కూల్చివేసిన ఘటనను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. ఖమ్మం జిల్లాలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేసిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని అన్నారు. ఇలాంటి చర్యలు జరుగుతున్నా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఇవి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలను భయపెట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ప్రాజెక్టు పేరుతో వేలాది కుటుంబాలను ఇళ్ల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజల జీవనోపాధిని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. మూసీ అభివృద్ధి చేయాలంటే ప్రజలను ఇళ్ల నుంచి వెళ్లగొట్టాల్సిన అవసరం లేదని కేటీఆర్ చెప్పారు. సరైన ప్రణాళికతో పనిచేస్తే ప్రజల ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అదే విధంగా పని చేసి చూపిందని గుర్తుచేశారు.

సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని, కానీ ఇప్పటికే ఉన్న ఇళ్లను మాత్రం కూల్చివేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ హయాంలోనే హైదరాబాద్ నగరంలో నీటి శుద్ధీకరణకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించామని ఆయన గుర్తుచేశారు. సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల వ్యయంతో నగరంలో అనేక శుద్ధీకరణ కేంద్రాలను నిర్మించామని తెలిపారు. నాగోల్ ప్రాంతంలో కూడా ఒక్క ఇల్లు కూల్చకుండా మూసీ నది అభివృద్ధి చేశామని కేటీఆర్ పేర్కొన్నారు. అదే విధంగా అభివృద్ధి కొనసాగించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కారణంగా ఇళ్లు, భూములు కోల్పోతున్న ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. బాధితులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని వారికి న్యాయం జరిగేలా పోరాడుతామని చెప్పారు. మూసీ నది అభివృద్ధి అంశం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం నగర అభివృద్ధి కోసం ప్రాజెక్టు చేపట్టినట్లు చెబుతుండగా, మరోవైపు బీఆర్ఎస్ నేతలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రజల ఇళ్లను కూల్చకుండా అభివృద్ధి సాధ్యమని ప్రతిపక్షం చెబుతుండగా, ప్రభుత్వం మాత్రం నగర భవిష్యత్ దృష్ట్యా ఈ ప్రాజెక్టు అవసరమని చెబుతోంది. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరింత వేడెక్కే అవకాశముంది.

# కవిత నోట జై ఆంధ్ర నినాదం..

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు.

రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు.

మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.



ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీ సెటిలర్ల ఓట్లు ఏ ఎన్నికల్లోనైనా కీలకంగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో, వారిని ఆకట్టుకోవడానికి కవిత ఈ నినాదాన్ని వాడుకున్నారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళుతున్నారు. రేపు ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ పర్యటన ముగిసిన వెంటనే తన కొత్త పార్టీ పేరు మరియు విధివిధానాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఉన్న అభిషేక్ మను సింఘ్వీ రెండోసారి రాజ్యసభకు వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేంద్రీయ నేతలు కే.సి. వేణుగోపాల్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "రాజ్యసభకు అవకాశం కల్పించినందుకు పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు" అన్నారు.

రెండో స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ఉండాలనేది రాత్రివరకు కట్టుబడి చర్చలు, సంప్రదింపుల తర్వాత నిర్ణయించబడింది. వేం నరేందర్‌రెడ్డి పేరుపై ఖరారైంది. ఎవరూ నరేంద్రరెడ్డి పేరుపై అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గట్టిగా ఈ అభ్యర్థిని ముందుకు పంపాలంటూ సిఫార్సు చేయడం, అలాగే పార్టీకి సన్నిహిత సంబంధాలున్నందున అధిష్ఠానం కూడా చివరకు సీఎం మాటకు ప్రాధాన్యత ఇచ్చింది.

తెలంగాణలోని ఇతర పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్, తమ అభ్యర్థులను నిలబెట్టకపోవడంతో ఈ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. సాధారణంగా, ఒక రాజ్యసభ అభ్యర్థి గెలవడానికి అసెంబ్లీ మెంబర్లలో తగిన మెజార్టీ అవసరం. ఇక్కడ కాంగ్రెస్‌కు మొదటి స్థానానికి అవసరమైన మెజార్టీ పూర్తిగా ఉంది. కానీ రెండో స్థానానికి కావాల్సిన బలం తక్కువగా ఉన్నందున, ఎంఐఎం, ఇతర సభ్యుల మీద ఆధారపడాల్సి ఉంది.

కానీ బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని నిలబెట్టకపోవడంతో, రెండో స్థానానికి కూడా ఏ పోటీ లేకుండా కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక అవుతున్నారని నిర్ధారించింది. మొదటి స్థానానికి అభిషేక్ మను సింఘ్వీకి ఎలాంటి అడ్డంకులు లేవు. రెండో స్థానానికి అవసరమైన మద్దతు మొత్తం కలిపి పూర్ణంగా లభించకపోయినప్పటికీ, ఎలాంటి ప్రత్యర్థులు లేకపోవడం వల్ల రెండు స్థానాలు కాంగ్రెస్ కోసం ఏకగ్రీవంగా దక్కుతున్నాయి.

అసెంబ్లీ స్పీకర్ లెక్కల ప్రకారం, బీఆర్ఎస్‌కు 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నా, అభ్యర్థి నిలబెట్టి గెలిపించడానికి ఇంకా ముగ్గురి మద్దతు అవసరం. కానీ బీఆర్ఎస్ పార్టీ ఈ అవకాశాన్ని వదులుకుంది. దీనివల్ల కాంగ్రెస్ అభ్యర్థులు రెండు స్థానాలు కూడా సులభంగా సొంతం చేసుకోవడం ఖాయం అయింది.అభ్యర్థుల నియామకంలో భాగంగా, అభిషేక్ మను సింఘ్వీ బుధవారం సాయంత్రం హైదరాబాద్ చేరారు. రెండో అభ్యర్థి కోసం రాత్రివరకు చర్చలు, సంప్రదింపులు జరిగాయి. చివరికి వేం నరేందర్‌రెడ్డి పేరును ఖరారు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చురుకుగా ఈ అభ్యర్థిత్వాన్ని గట్టిగా ప్రోత్సహించడం, పార్టీ అంతర్గత సమ్మతం, ఇతర అభ్యర్థుల అభ్యంతరాలు లేకపోవడం కారణంగా ఈ నిర్ణయం పక్కాగా జరిగింది.రాజ్యసభ ఎన్నికలు సాధారణంగా అనేక పార్టీల బలాబలాలపై ఆధారపడతాయి. ఇక్కడ కాంగ్రెస్‌కి అసెంబ్లీలో 66 మంది ఎమ్మెల్యేలు, సీపీఐ నుంచి ఒకరి మద్దతు, మజ్లిస్ నుంచి మరో ఏడు మంది ఎమ్మెల్యేల మద్దతు కలిపి మొత్తం బలం 73 ఉంది. గెలిచే అవకాశం 40 మంది ఓటు అవసరమైన మొదటి స్థానానికి సమర్థంగా ఉంది. రెండో స్థానానికి అవసరమైన బలం 80, కాని ప్రత్యర్థులు లేని పరిస్థితిలో ఏకగ్రీవంగా ఎన్నిక అవుతోంది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున హాజరై అభ్యర్థులను ప్రోత్సహించడం, పార్టీలో ఏకగ్రీవ సానుకూలతను చూపడం ముఖ్యంగా విశేషం. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని నిలబెడితే, రెండో స్థానానికి పోటీ తప్పనిసరిగా అవుతుంది. కానీ ఈసారి, బీఆర్ఎస్ లేకపోవడం వలన, కాంగ్రెస్ రాష్ట్రంలో రెండు రాజ్యసభ స్థానాలను సులభంగా దక్కించుకుంది.

ఈ ఎన్నికల్లో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేంద్రరెడ్డి రాజ్యసభకు ఎంపిక కావడం, కాంగ్రెస్ కోసం తెలంగాణ రాజకీయాల్లో ఒక ముఖ్య ఘట్టంగా పరిగణించవచ్చు.

# టోలీ-చౌకిలో విషాదం

**మొదటిపేజీ తరువాయి**

ఉన్నట్టు తెలిసింది.

**రీటైనింగ్ వాల్ కూలి..**

టోలీచౌకి అల్ హస్నాత్ కాలనీలో అరాఫత్ కొత్తగా ఇల్లు కట్టిస్తున్నాడు. జీ ప్లస్ 2 అంతస్తులకు అనుమతి తీసుకుని, దానికి విరుద్ధంగా 7 అంతస్తులు కట్టాడు. కాంట్రాక్టర్ నాజర్ పనులు జరిపిస్తున్నాడు. ఒడిశాకు చెందిన రమేశ్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఆదినారాయణ, తిరుపతి రావు, ఆర్ రమేశ్ కూలీలుగా పని చేస్తున్నారు. అంతస్తుల నిర్మాణం పూర్తి కాగా ప్రస్తుతం ఎలివేషన్ పనులు జరుగుతున్నాయి. ఎప్పటిలాగే గురువారం రమేశ్, ఆదినారాయణ, తిరుపతి రావు, రమేశ్ పనికి వచ్చారు. పెంట్ హౌస్ కట్టిన ఆఖరు అంతస్తులో గోవా కర్రలపై నిలబడి రీటైనింగ్ వాల్ కట్టే పని చేస్తున్నారు. ఆ సమయంలో రీటైనింగ్ వాల్ కూలి గోవా కర్రలపై పడింది. దాంతో నలుగురు అంత ఎత్తు నుంచి కింద పార్క్ చేసి ఉన్న ఓ కారు, ఆటోపై పడ్డారు. వారిపై రీటైనింగ్ వాల్ కోసం ఉపయోగించిన ఇటుకలు పడ్డాయి. తీవ్రంగా గాయపడి ఆదినారాయణ, తిరుపతి రావు అక్కడికక్కడే చనిపోయారు. గాయపడ్డ మిగితా ఇద్దరిని మొదట స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత గాంధీ ఆస్పత్రికి మార్చారు. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు సమాచారం.

**భవనం యజమాని, కాంట్రాక్టర్‌పై కేసులు**

ఇక, ఆటోలో కూర్చొని ఉన్న అహ్మద్‌కు కూడా గాయాలయ్యాయి. విషయం తెలియగానే పోలీసులు, హైడ్రా, జీహెచ్ఎంసీ, ఫైర్ అధికారులు ప్రమాద స్థలానికి వచ్చి సహాయక పనులు చేపట్టారు. గోవా కర్రలు చాలా రోజుల నుంచి ఉపయోగిస్తున్నవి కావడం వల్లనే విరిగిపోయాయని అధికారులు అంటున్నారు. పనులు జరిపిస్తున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కూడా విషాదానికి కారణం అని చెప్పారు. అంత ఎత్తులో పని చేయిస్తున్నప్పుడు కూలీలకు సేఫ్టీ బెల్టులు ఇవ్వాల్సి ఉండగా కాంట్రాక్టర్ ఆ జాగ్రత్త తీసుకోలేదని చెప్పారు. జరిగిన ప్రమాదంపై టోలీచౌకి పోలీసులు భవనం యజమాని, కాంట్రాక్టర్‌పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.450 కోట్లతో ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్

**మొదటిపేజీ తరువాయి**

చేయబోతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. నాంపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను రైల్వే అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సెకండ్ ఫేజ్‌లో యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ విస్తరించనున్నట్టు చెప్పారు. మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైల్వేలో నూతన శకం ప్రారంభమైందని కొనియాడారు. భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో పెట్టుకుని నాంపల్లి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఈ స్టేషన్ నుంచి ప్రతిరోజు దాదాపు 25 వేల మంది ప్రయాణాలు చేస్తుంటారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వసతులు నాంపల్లి రాబోతున్నాయని చెప్పారు. రూ.350 కోట్లతో ఆధునీకరణ పనులు సాగుతున్నాయని వివరించారు. వచ్చే ఏడాది చివరి కల్లా స్టేషన్ పనులు పూర్తవుతాయన్నారు. పనులు పూర్తయ్యే వరకు కేంద్రమంత్రిగా నిత్యం మానిటరింగ్ చేస్తానని కిషన్ రెడ్డి తెలిపారు.

**గతంలో అన్యాయం**

గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో రైల్వేకు రూ.258 కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, బీజేపీ అధికారంలోకి వచ్చాక రూ.5,454 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో మొత్తం 42 రైల్వే స్టేషన్లను అధునాతన టెక్నాలజీతో అభివృద్ధి చేస్తున్నామని, రూ.47 వేల కోట్లకు పైగా రైల్వే అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. 353 కొత్త లైన్లు, 513 కిలోమీటర్ల లైన్లను అప్డేట్ చేసినట్లు చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లలో ఉన్న ట్రాఫిక్‌ను తగ్గించడానికి నాలుగో రైల్వే టెర్మినల్ చర్లపల్లిని తెలంగాణకు అంకితం చేసినట్లు వెల్లడించారు. 639 కిలోమీటర్ల రైల్వే లైన్లలో ప్రమాదాలు జరగకుండా కవచ్ టెక్నాలజీని ఉపయోగించినట్లు చెప్పారు. త్వరలోనే వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 490 ఆర్వోబీలు, ఆర్‌యూబీలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఇంత చేసినా 8 మంది ఎంపీలు ఏం చేశారని విమర్శిస్తున్నారని, వారి చెంప చెళ్లుమనిపించేలా అభివృద్ధి జరుగుతున్నదని వ్యాఖ్యానించారు. అర్థం పర్థం లేకుండా మాట్లాడే వారికి ఈ అభివృద్ధి గుణపాఠమవుతుందని పేర్కొన్నారు.

**పదేండ్లలో గ్రామాలకు రూ.11 వేల కోట్లు**

తెలంగాణలో దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థలకు రూ.11,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 2015 16 నుంచి 2019 20 వరకు రూ.5,060 కోట్లు విడుదల చేయగా, 2020 నుంచి 2026 వరకు కేటాయింపులు 80 శాతం పెరిగి రూ.9,050 కోట్లకు చేరుకున్నాయన్నారు.



అందులో రూ.6,051 కోట్ల నిధులు జనవరి 2026కి ముందే విడుదల చేశారని తెలిపారు. గ్రామీణ స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘం కేటాయింపుల కింద 2026లో రాష్ట్రం ఇప్పటివరకు రూ.1,034.42 కోట్ల నిధులు అందుకున్నదని వివరించారు. ఈ నిధులతో రాష్ట్రంలోని 12,702 గ్రామ పంచాయతీలకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 5న రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు మొదటి విడుతగా రూ.259.36 కోట్లు, రెండో విడుతగా రూ.387.1 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో మూడో విడుత నిధులను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసినట్లు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. దీని ద్వారా తెలంగాణకు రూ.387.96 కోట్ల నిధులు విడుదలయ్యాయని తెలిపారు. నిధులకు సంబంధించిన ఖర్చుల వినియోగ ధృవీకరణ పత్రాలు (యుటిలైజేషన్ సర్టిఫికెట్స్) కేంద్రానికి సమర్పించిన తర్వాత మిగిలిన రూ.2,000 కోట్లను కూడా మంజూరు చేస్తారని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించి అన్యాయం చేశారని విమర్శించారు. దీంతో అనేక మంది సర్పంచ్‌లు తమ పదవీ కాలంలో అమలు చేసిన పనులకు నిధులు అందకపోవడంతో రాజీనామా చేశారని, కొన్నిచోట్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది, రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాగే బలోపేతం చేసేందుకు సిద్ధమవ్వాలని డిమాండ్ చేశారు. మిగిలిన నిధులను కూడా వెంటనే కేటాయించి కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లకు తమ ప్రభుత్వంపై విశ్వాసం కల్పించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు.

# ముక్రాకె సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

- **ఒక సీసీటీవీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం.**
- **ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ బండారి రాజు**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి9 వార్త న్యూస్)**







జిల్లా వ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఒక ఉద్యమంలా కొనసాగాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు. ఇచ్చోడ మండలం ముక్రాకె గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ ప్రతినిధుల సహకారంతో గ్రామంలోని ముఖ్య ప్రాంతాలలో 6 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలను కాపాడటంతో పాటు దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టడానికి ఈ కెమెరాలు ఉపయోగపడతాయని ఇచ్చోడ ఎస్హెచ్ఓ బండారి రాజు తెలిపారు. నేరాల నివారణకు సీసీటీవీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని, ఒక కెమెరా వందమంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని తెలిపారు. ప్రజలు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి తమ గ్రామాలు, కాలనీలు, వ్యాపార సంస్థల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒకవేళ నేరాలు జరిగినా నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.



# ప్రజాపాలనప్రగతి ప్రణాళిక (99రోజులు) పై అవగాహన

**బజార్హత్నూర్, మార్చి 5(డిడి9న్యూస్):-**

ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99రోజులు )పై బజార్హత్నూర్ మండలంలోని రైతు వేదికలో గురువారం రోజు 3 గంటలకు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని నూతన సర్పంచ్లు,పంచాయతీకార్యదర్శిలు,ఏపిఓలు, ఏపిఎంలు, ఈసిలు, టీఏలు వివిధ శాఖల లైవ్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్న సందర్భంగా వీరికి స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఎంపీవో మహేందర్ రెడ్డి, ఏపిఓశ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ వెంకటేష్ తదితరులు అవగాహనా కల్పించారు. (నేడు) శుక్రవారం నుంచి మూడు నెలలు ప్రజా పాలన కార్యక్రమం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.



# గొల్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి, మార్చి 05(డిడి9 వార్త):**

రామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం సందర్శించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పథకం లబ్ధిదారులు మెరుగు లక్ష్మీ, రాజయ్య నిర్మించుకుంటున్న ఇంటి పనుల పురోగతిని చూసి, నిర్మాణ పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఉగాది పండుగ నాటికి ఇళ్లను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని లబ్ధిదారులకు సూచనలు చేశారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గొల్లపల్లి మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రాగి జావా అందిస్తున్నారా అని కూడా ఆరా తీశారు. పోషకాహారం అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్న కలెక్టర్ పాఠశాలల్లో



పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను కూడా పరిశీలించిన ఆయన వారికి నోట్‌బుక్స్ అందజేసి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులతో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్ వారిని అభినందించారు. విద్యార్థులు పాఠాలను బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు వారి అభ్యాస నైపుణ్యాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసీల్దార్, పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి కార్యక్రమంను విజయవంతం చేద్దాం రండి.

**బజార్హత్నూర్, మార్చి 6(డిడి9న్యూస్ ):-**

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలో శుక్రవారం రోజు నిర్వహించనున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వస్తున్న సందర్భంగా బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీనాయకులు ,కార్యకర్తలు శుక్రవారం 6 న ఉదయం 10:00 గంటలకు హాజరై కార్యక్రమం విజయ వంతం చేయుటకు బజార్ హత్నూర్ మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు సకాలంలో తరలి రావాలని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జల్కె పాండురంగ్ గురువారం పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి బజార్హత్నూర్ నుంచి ఉదయం 8 గంటలకు బయలు దేరనున్నామని ఆయన అన్నారు.



# రైతు వేదికలో రైతులకు సాంకేతిక వ్యవసాయం పై అవగాహన ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం.

**బజార్హత్నూర్,మార్చి, 5(డిడి9న్యూస్ ):-**

రైతులు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఆధునిక వ్యవసాయం చేపట్టేలా అవగాహన కల్పించే ఉద్దేశంతో శుక్రవారం ఉదయం 9:30 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు బోథ్లోని రైతు వేదికలో ప్రత్యేక సమావేశం నిర్వహించబడుతుందని బోథ్ బ్లాక్ ఆత్మ కమిటీ అధ్యక్షులు గొర్ల రాజుయాదవ్ గురువారం రోజు తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీవ్యవసాయం & గ్రామీణ మార్పుఅనే అంశాలపై బడ్జెట్ అనంతర కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారని పేర్కొన్నారు.ఈ ప్రసంగాన్ని రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించే ఏర్పాట్లుచేయబడినవని తెలిపారు.ఈ కార్యక్రమాన్నిబోథ్ బ్లాక్ వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) సౌజన్యంతో నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కాన బోథ్ బ్లాక్ ఆత్మ కమిటీ సభ్యులు, రైతుప్రతినిధులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# సాలంపాడ్‌లో హోలీ సంబరాలు..
# హోరెత్తిన కుస్తీ పోటీలు

**బోధన్, నిజామాబాద్ 05 మార్చి(డీడీ9 వార్త) :**

సాలూర మండలంలోని సాలంపాడ్ గ్రామంలో హోలీ పండుగ వేడుకలు గురువారం అంబరాన్నంటాయి. రంగుల పండుగను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి, బస్వంత్ రావు పటేల్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బస్వంత్ రావు పటేల్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న కుస్తీ వంటి సంప్రదాయ క్రీడలను పునరుద్ధరించడమే మా లక్ష్యం. పండుగ రోజున ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల యువతలో నూతనోత్సాహం కలగడమే కాకుండా, గ్రామంలో ఐకమత్యం పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమీప గ్రామాల నుంచి తరలివచ్చిన మల్లయోధులు తమ బాహుబలాన్ని ప్రదర్శిస్తూ తలపడ్డారు. విజేతల కోసం జరిగిన పోరు హోరాహోరీగా సాగింది. గెలుపొందిన క్రీడాకారులను సర్పంచ్ నర్మదా సంతోష్ రెడ్డి, బస్వంత్ రావు పటేల్ అభినందించి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.



# సేవా కార్యక్రమాల్లో భీంగల్ వేముగల్లు లయన్స్ క్లబ్ ఘనత




- **అన్నపూర్ణ కార్యక్రమంలో అవార్డుల పంట**

**నిజామాబాద్ జిల్లా 05 మార్చి(డీడీ9 వార్త) :**

ఆర్మూర్, నిర్మల్ లయన్స్ క్లబ్ సభ్యులు సంయుక్తంగా నిర్వహించిన అన్నపూర్ణ ప్రతిష్ఠాత్మక సేవా కార్యక్రమంలో భీంగల్ వేముగల్లు లయన్స్ క్లబ్ తమ అసాధారణ సేవా దృక్పథంతో విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో ఉత్తమ అవార్డులను కైవసం చేసుకుంది. సమాజ హితమే లక్ష్యంగా నిరుపేదల ఆకలి తీర్చడంలో చూపిన చొరవకు ఆకలి నిర్మూలన విభాగంలో, అలాగే చలికాలంలో నిరాశ్రయులకు అండగా నిలుస్తూ చేపట్టిన దుప్పట్ల పంపిణీకి, చిన్నారుల భవిష్యత్తును కాంక్షిస్తూ నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు మరియు లయన్స్ నాయకత్వ శిక్షణ కార్యక్రమాల్లో చూపిన క్రియాశీలక పాత్రకు గాను క్లబ్‌కు వరుసగా ఉత్తమ పురస్కారాలు లభించాయి. క్లబ్ సాధించిన ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించిన గజ్జెల చైతన్య ఉత్తమ కార్యదర్శిగా, ఎడ్ల శేఖర్ ఉత్తమ కోశాధికారిగా అవార్డులు అందుకోగా, డాక్టర్ రామావత్ శ్రీకాంత్ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నార. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ గుర్తింపు తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని హర్షం వ్యక్తం చేయగా, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ పురస్తు లింబాద్రి, ర్యాడా శ్రీనివాస్, భుక్యా లింబాద్రి తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. మీకు ఇంకా ఏదైనా సహాయం కావాలా?

# ఖమేనీ చనిపోయినా ఇరాన్ వెనక్కి తగ్గకపోవడానికి కారణం IRGC.. ఇది సైన్యం కాదు అంతకు మించి.

**బజార్హత్నూర్, మార్చి 5(డిడి9న్యూస్ ):-**

ప్రపంచంలో ఏ దేశానికైనా సైన్యం ఒకటే ఉంటుంది.. కానీ ఇరాన్ లో మాత్రమే సైన్యానికి, ప్రభుత్వానికి సమాంతరంగా కొనసాగే వ్యవస్థ ఉంది. అదే, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (IRGC).



**ఇరాన్ రాజకీయ, సైనిక మరియు ఆర్థిక ముఖచిత్రంలో ఐఆర్ జీసీది అత్యంత కీలకమైన పాత్ర.**

వాస్తవానికి దేశ సైన్యం కంటే, ప్రభుత్వాని కంటే ఈ రివల్యూషనరీ గార్డ్స్ కే అధికారాలు ఎక్కువ. ఈ విప్లవ సైన్యం కేవలం ఇరాన్ సుప్రీం లీడర్ కు మాత్రమే జవాబుదారీగా ఉంటుంది. ప్రభుత్వానికి కానీ, ప్రధాని, అధ్యక్షుడు.. తదితర వ్యవస్థలకు ఇది ఎలాంటి బాధ్యత వహించదు. దేశ సరిహద్దులను కాపాడటంతో పాటూ ఇస్లామిక్ విప్లవ ఆశయాలను రక్షించడం ఐఆర్ జీసీ ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్‌లో 1979 లో జరిగిన ఇస్లామిక్ విప్లవం తర్వాత, అప్పటి సుప్రీం లీడర్ ''ఆయతొల్లా రుహొల్లా ఖొమేనీ'' ఈ దళాన్ని స్థాపించారు. అప్పట్లో సాధారణ సైన్యం పాత రాజు (షా) పట్ల విధేయత చూపుతుందనే భయంతో, కేవలం ఇస్లామిక్ వ్యవస్థకు మరియు సుప్రీం లీడర్‌కు మాత్రమే జవాబుదారీగా ఉండేలా ఈ ప్రత్యేక దళాన్ని రూపొందించారు. కాలక్రమేణా ఇది దేశంలోని అన్ని విభాగాలపై పట్టు సాధించి, ఒక శక్తిమంతమైన సామ్రాజ్యంగా ఎదిగింది. ఐఆర్ జీసీకి స్వంతంగా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాలు ఉన్నాయి. దీనిలోని రెండు ప్రధాన విభాగాలు కాగా, ఒకటి.. ఖుద్స్ ఫోర్స్ (ఐఆర్ జీసీ యొక్క విదేశీ విభాగం), రెండోది బాసిజ్ మిలీషియా (అంతర్గత విభాగం). ఇరాన్ వెలుపల లెబనాన్, సిరియా, ఇరాక్, యెమెన్ వంటి దేశాల్లో సైనిక మరియు వ్యూహాత్మక కార్యకలాపాలను ఖుద్స్ ఫోర్స్ నిర్వహిస్తుంది. హిజ్బుల్లా, హమాస్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడంలో ఇది కీలకం. దేశంలో తలెత్తే నిరసనలను అణిచివేసేందుకు, విప్లవ వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవడానికి బాసిజ్ మిలీషియాను ఉపయోగిస్తారు. ఐఆర్జీసీ యొక్క అతిపెద్ద బలం దాని అధికారక్రమం. ఇది ఇరాన్ ప్రభుత్వానికి లేదా అధ్యక్షుడికి జవాబుదారీ కాదు. ఇది నేరుగా దేశ అత్యున్నత నాయకుడైన ''సుప్రీం లీడర్'' ఆదేశాల మేరకు పనిచేస్తుంది. దీనివల్ల దేశ విదేశాంగ విధానంలో మరియు అంతర్గత రాజకీయాల్లో ఐఆర్□జీసీ మాటకే మొగ్గు ఉంటుంది. వాస్తవానికి, ఇరాన్ యొక్క అణు కార్యక్రమం మరియు క్షిపణి వ్యవస్థల నియంత్రణ కూడా వీరి చేతుల్లోనే ఉంటుంది. ఐఆర్జీసీ కేవలం ఆయుధాలతోనే కాకుండా, ఆర్థిక బలంతోనూ దేశాన్ని శాసిస్తోంది. ఇరాన్‌పై అంతర్జాతీయ ఆంక్షలు ఉన్నప్పటికీ, దేశంలోని చమురు, గ్యాస్, నిర్మాణం, టెలికమ్యూనికేషన్స్ మరియు బ్యాంకింగ్ రంగాల్లోని ప్రధాన కంపెనీలు ఐఆర్జీసీ నియంత్రణలో ఉన్నాయి.





# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్

**నిజామాబాద్ జిల్లా 05 మార్చి(డీడీ9 వార్త) :**

నిజామాబాద్ నగరంలోని టౌన్ 1 పోలీస్ స్టేషన్ పరిధిలో గల కచ్చియాన్ మసీదులో మసీదు కమిటీ అధ్యక్షుడు యాసిన్ భాయ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మసీదుకు చేరుకున్న సీపీకి కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానం పలకగా ఆయన మేహిమాన్ హజ్జి పర్యవేక్షణలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలు, దువాలో భక్తితో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి రంగురంగుల ఫలాలు, పానీయాలతో ఉపవాస దీక్షను విరమించిన సీపీ, ఈ సందర్భంగా రంజాన్ మాసం యొక్క గొప్పతనాన్ని విశ్లేషణాత్మకంగా వివరించారు. రంజాన్ అనేది కేవలం ఆహార పానీయాలను వదిలివేసే ఉపవాసాల నెల మాత్రమే కాదని, అది మనస్సును పరిశుభ్రం చేసుకునే ఆత్మపరిశీలన కాలమని, ఉపవాసం ద్వారా మనిషిలో క్రమశిక్షణ, సహనం మరియు ఇంద్రియ నిగ్రహం పెంపొందుతాయని ఆయన ఉద్ఘాటించారు. సమాజంలోని పేదల పట్ల కరుణాభావం కలిగి ఉండటం, దానధర్మాలు చేయడం, సోదరభావంతో మెలగడం వంటి విలువలు ఈ పవిత్ర మాసంలో మరింతగా ఆవిష్కృతమవుతాయని, అల్లా కృపతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు, రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వాలు నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు ఇదే రీతిలో ఐక్యతను చాటుతూ జిల్లాకు మరియు రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సామూహిక ఇఫ్తార్ విందులో ట్రాఫిక్ ఏసీపీ, నిజామాబాద్ డివిజన్ ఇంచార్జి శ్రీ మస్తాన్ అలీ, ట్రాఫిక్ సీఐ శ్రీ ప్రసాద్, వన్ టౌన్ ఎస్‌హెచ్ఓ రఘుపతిలతో పాటు మసీదు కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఆఫీస్ బాయ్, సెక్రెటరీ ఇస్మాయిల్ మరియు వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అతివేగం.. ఇద్దరి ప్రాణం తీసింది

- **నిజామాబాద్ బైపాస్ రోడ్డులో ఘోర ప్రమాదం**
- **కెనాల్‌లోకి దూసుకెళ్లి మూడు పల్టీలు కొట్టిన కారు**
- **సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీ సాయిచైతన్య**



**నిజామాబాద్ జిల్లా 05 మార్చి(డీడీ9 వార్త) :**

అతివేగం.. అజాగ్రత్త.. వెరసి ఇద్దరు అమాయక కార్మికుల ప్రాణాలను బలితీసుకున్నాయి. నిజామాబాద్ నగర శివారులోని డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల బైపాస్ రోడ్డుపై గురువారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. మహారాష్ట్రలోని నాందేడ్‌కు వెళ్లి తిరిగి వస్తున్న ఇటుకల బట్టీ కార్మికుల వాహనం నియంత్రణ కోల్పోయి కెనాల్‌పై నుంచి కిందకు దూసుకెళ్లి మూడు పల్టీలు కొట్టింది. ఈ పెను ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురు మృత్యువుతో పోరాడుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాంతానికి చెందిన చింతల శ్రీనివాస్ అనే ఇటుకల బట్టీ వ్యాపారి వద్ద కొంతమంది కార్మికులు పని చేస్తున్నారు. వీరంతా తమ కుటుంబ అవసరాల నిమిత్తం, ముఖ్యమైన విషయం మాట్లాడటం కోసం మారుతి ఈకో వాహనం టీఎస్ 17 కే 0762 లో మహారాష్ట్రలోని నాందేడ్‌కు వెళ్లారు. పని ముగించుకుని తిరిగి ప్రయాణమైన వీరు గురువారం తెల్లవారుజామున నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి సమీపంలోని బైపాస్ రోడ్డు వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో కారు డ్రైవర్ వాహనాన్ని అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కెనాల్‌పై నుంచి కిందకు పడిపోయింది. కారు వేగం ఎంతలా ఉందంటే.. అది మూడు పల్టీలు కొట్టి నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురిని గమనించిన స్థానికులు, పోలీసులు వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీ ప్రమాద తీవ్రత దృష్ట్యా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య వెంటనే స్పందించి ఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును, కారు పడిపోయిన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డిచ్‌పల్లి ఎస్సై ఎండి ఆరిఫ్, రూరల్ ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్‌లను అడిగి పూర్తి వివరాలు సేకరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాన్ని నడపడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించాలి. ముఖ్యంగా బైపాస్ రోడ్లపై వేగ పరిమితి దాటి ప్రయాణించడం ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది. కుటుంబాల బాధ్యతను గుర్తుంచుకుని డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.



# బోధన్ పరీక్షా కేంద్రాల్లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**బోధన్, నిజామాబాద్ 05 మార్చి(డీడీ9 వార్త) :**

బోధన్ పట్టణంలోని పలు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించారు. విజేత, ఉషోదయ, విద్యా వికాస్ జూనియర్ కళాశాలల్లోని కేంద్రాలను సందర్శించిన కలెక్టర్.. విద్యార్థులకు కల్పించిన తాగునీరు, టాయిలెట్స్ వంటి కనీస వసతులను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరాల నిఘాను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గణితం 1బి, జువాలజీ, హిస్టరీ పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న ఆమె, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోనికి అనుమతించాలని, బాలికల తనిఖీ కోసం ఏఎన్ఎంల సహకారం తీసుకోవాలని సూచించారు. కొన్ని కేంద్రాల్లో నిబంధనల అమలులో లోపాలు ఉండటంపై అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని డీఐఈఓ రవికుమార్ కు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.




# డ్రైవర్ల ఆరోగ్యమే.. ప్రయాణికుల భద్రత

- **బోధన్‌లో అరైవ్-అలైవ్ ఉచిత వైద్య శిబిరం**
- **సుమారు 100 మంది డ్రైవర్లకు కంటి, వినికిడి పరీక్షలు**

**బోధన్, నిజామాబాద్ 05 మార్చి(డీడీ9 వార్త) :**

రోడ్డు ప్రమాదాల నివారణలో వాహన చోదకుల పాత్ర అత్యంత కీలకమని, వారి దృష్టి లోపాలు లేని కంటిచూపు, స్పష్టమైన వినికిడి ప్రయాణికుల భద్రతకు శ్రీరామరక్ష అని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్‌అలైవ్ కార్యక్రమంలో భాగంగా.. నిజామాబాద్ సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు గురువారం బోధన్ పోలీస్ స్టేషన్‌లో వాహన డ్రైవర్లకు ఉచిత కంటి, వినికిడి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ బోధన్ వారి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో ఆర్టీసీ, ప్రైవేటు పాఠశాలల బస్సులు, అంబులెన్స్ మరియు ఆటో డ్రైవర్లకు ప్రత్యేక పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ బెనిట జాన్, ఆడియాలజిస్ట్ డాక్టర్ బిపిన్ డ్రైవర్లను పరీక్షించి, దృష్టి లోపం ఉన్న వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. సుమారు 100 మంది డ్రైవర్లు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రహదారి నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాదని, ప్రాణాలు కాపాడటం కోసమని ఆయన గుర్తుచేశారు. ప్రమాదాల రహిత సమాజం కోసం పోలీసులు చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలకు ప్రజలు, డ్రైవర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి భశ్వేశ్వర్ రావు, విద్యావికాస్ చైర్మన్ శ్రీనివాస్, ఎస్హెచ్ఓ వెంకట నారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భావి తరాలకు ఆ వృత్తి వద్దు..: సీపీ పి.సాయిచైతన్య పిలుపు

- **ఘనంగా అంతర్జాతీయ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం**

**నిజామాబాద్ జిల్లా 05 మార్చి(డీడీ9 వార్త) :**




తప్పనిసరి పరిస్థితుల్లో ఎంచుకున్న వృత్తిని ఈ తరంతోనే ముగించాలని, భావి తరాలకు అది పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కుటుంబ పోషణ కోసం ఈ వృత్తిలోకి వచ్చినప్పటికీ, దీనినే శాశ్వత జీవనాధారంగా భావించవద్దని సూచించారు. మీ పిల్లలు ఈ వృత్తిలోకి రాకుండా, వారిని విద్యావంతులను చేసి ఉన్నత స్థానాల్లో నిలబెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులుగా మీపై ఉంది. వారి బంగారు భవిష్యత్తును పాడుచేయకండి అని హితవు పలికారు. మహిళా సెక్స్ వర్కర్ల హక్కుల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సీపీ భరోసా ఇచ్చారు. షీ టీమ్స్, భరోసా సెంటర్ల సేవలను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటుపడి వేధించే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా సంక్షేమ అధికారిణి డి.పద్మ అనిల్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన సిబ్బందిని, పీర్ ఎడ్యుకేటర్లను మరియు మహిళలను అతిథులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ టీఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సిద్దయ్య, వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ. పురుషోత్తం, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ. వికాస్, డిపిఎం సుధాకర్, సిపిఓ మోయిజ్ అహ్మద్, సఖి సెంటర్ ప్రతినిధి భానుప్రియ, స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం గుప్తా, వెంకటేశ్వరరావు, మేనేజర్లు శివ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.





## మంచు మనోజ్ 'డేవిడ్ రెడ్డి'లో రాశి ఖన్నా

మంచు మనోజ్ హీరోగా హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'డేవిడ్ రెడ్డి'. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన ఒక వీరోచిత గాథను వెండితెరపై ఆవిష్కరిస్తున్న ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా అంతా బ్రిటిష్ వారిపై పోరాడిన 'డేవిడ్ రెడ్డి' అనే యోధుడి చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా 'వార్ డాగ్' అనే బైక్ నిలవనుంది. సుమారు 700 కేజీల బరువుతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఈ బైక్ మనోజ్ క్యారెక్టరైజేషన్‌ను ఎలివేట్ చేయబోతోంది. ఇక ఈ సినిమాలో కోలీవుడ్ హిట్ మూవీ 'ప్రిన్స్' ఫేమ్ మరియా కథానాయికగా నటిస్తోంది. అయితే ఈ మూవీకి సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక మాస్ ఐటెం సాంగ్ ప్లాన్ చేసినట్లు, అందులో మనోజ్‌తో కలిసి స్టెప్పులు వేయడానికి టాలెంటెడ్ బ్యూటీ రాశి ఖన్నాను ఎంపిక చేసినట్లు సమాచారం. ఒక పక్క పవర్ ఫుల్ పీరియాడిక్ కథను చెబుతూనే, ఈ సినిమా కథ మరోపక్క రాశి ఖన్నా స్పెషల్ సాంగ్‌తో మాస్ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. చాలా కాలం తర్వాత మనోజ్ నుంచి వస్తున్న ఈ మాస్ బొమ్మపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.



## ప్రభాస్- సందీప్ వంగా స్పిరిట్ షూటింగ్ అప్‌డేట్.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, 'యానిమల్' ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుండి అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా మొదటి షెడ్యూల్ విజయవంతంగా పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ప్రస్తుతం చిన్న విరామం ప్రకటించింది. దర్శకుడు సందీప్ వంగా తదుపరి భారీ షెడ్యూల్ కోసం పక్కా ప్లానింగ్‌తో సిద్ధమవుతున్నారు.

కాగా ఈ సినిమా తదుపరి షెడ్యూల్ మే నెల నుండి ప్రారంభం కానుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్‌పై కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా గ్లోబల్ స్టాండర్డ్స్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించేందుకు సందీప్ వంగా టీమ్ కసరత్తు చేస్తోంది. ప్రభాస్ ఇందులో ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తుండగా, ఆయన మేకోవర్, యాటిట్యూడ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాలో తృప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, వివేక్ ఒబెరాయ్, కాంచన వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని టి-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి 2027 మార్చి 5న 'స్పిరిట్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ప్రభాస్ మార్క్ మాస్.. సందీప్ వంగా మార్క్ మేకింగ్ కలిస్తే బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.






## ట్రైన్ ఎక్కైనా.. కొరియా వెళ్తా

మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.

## లైలా మజ్ను సీక్వెల్‌లో హీరోయిన్‌గా 'ధురంధర్' భామ..



ఇటీవల విడుదలైన 'యుఫోరియా' చిత్రంలో చైత్రగా నటించి మెప్పించిన సారా అర్జున్, ఇప్పుడు బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఇంతియాజ్ అలీ కళ్లలో పడింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న 'ధురంధర్'తో హీరోయిన్‌గా పరిచయమైన సారా, తన క్యూట్ లుక్స్‌తో పర్ఫార్మెన్స్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, ఇంతియాజ్ అలీ తదుపరి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'హీర్ రంఝా'లో సారా అర్జున్‌ను కథానాయికగా ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

గతంలో తృప్తి దిమ్రీ, అవినాష్ తివారీ జంటగా వచ్చిన 'లైలా మజ్ను' చిత్రానికి సీక్వెల్‌గా ఈ 'హీర్ రంఝా'ను రూపొందిస్తున్నారు. ప్రేమికుల రోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించిన ఇంతియాజ్ అలీ, ఒక కొత్త జోడీతో ఈ ఎపిక్ లవ్ స్టోరీని తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం సారా అర్జున్‌తో చిత్రబృందం చర్చలు జరుపుతున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. ఒకవేళ సారా ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, హిందీలో ఆమె కెరీర్‌కు ఇది పెద్ద ప్లస్ అవుతుంది. మరోవైపు సారా అర్జున్ నటించిన 'ధురంధర్ 2' కూడా విడుదలకు సిద్ధమవుతోంది. మొదటి భాగం సృష్టించిన ఇంపాక్ట్ వల్ల సీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి. అటు సౌత్‌లో ప్రాజెక్టులు చేస్తూనే, ఇటు నార్త్‌లో ఇంతియాజ్ అలీ వంటి లెజెండరీ డైరెక్టర్‌తో పనిచేసే అవకాశం రావడం సారా అదృష్టమనే చెప్పాలి. ఈ క్రేజీ కాంబినేషన్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## హాలీవుడ్ రేంజ్‌లో 'వృషకర్మ' గ్లింప్స్. అదిరిపోయిన నాగచైతన్య మాస్ ట్రాన్స్‌ఫర్మేషన్

యువసామ్రాట్ నాగచైతన్య తన కెరీర్‌లో ఎన్నడూ చూడని ఒక విభిన్నమైన జోనర్‌లోకి అడుగుపెడుతున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ అందించిన కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న భారీ మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (SVCC), సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ తాజాగా విడుదలై సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. కేవలం రెండు నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో దర్శకుడు కార్తీక్ దండు ఒక భయంకరమైన సూపర్ నేచురల్ ప్రపంచాన్ని కళ్లకు కట్టారు.

గ్లింప్స్ ప్రారంభంలోనే ఒక దుష్టశక్తి ఒక డ్రాయింగ్‌ను గీస్తూ ఉండటం, అకస్మాత్తుగా ఆ డ్రాయింగ్ నుంచి ఒక గబ్బిలం ఆకారంలో ఉన్న శక్తి బయటకు వచ్చి ఒక వ్యక్తి తల నుంచి దూసుకుపోతూ అతన్ని చంపేయడం వంటి దృశ్యాలు మైండ్ బ్లోయింగ్ అనిపిస్తున్నాయి.. 'దుష్టశక్తులు మేల్కొన్నప్పుడు.. విధి ఒక 'వృషకర్మ'ను ఎంచుకుంటుంది' అంటూ వచ్చే వాయిస్ ఓవర్ సినిమా థీమ్‌ను స్పష్టం చేస్తోంది. చివర్లో నాగచైతన్య ఎంట్రీ మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉంది. రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో చైతూ మాస్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా ఉంది.

ఈ సినిమా మేకింగ్ వాల్యూస్ చూస్తుంటే ఏదో హాలీవుడ్ సినిమా చూస్తున్న అనుభూతి కలుగుతోంది. అజనీష్ లోక్‌నాథ్ అందించిన హారర్ అండ్ థ్రిల్లింగ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ప్రతి ఫ్రేమ్‌ను ఎలివేట్ చేసింది. రాహుల్ హెరియన్ సినిమాటోగ్రఫీ, శ్రీ నాగేంద్ర టాంగల ప్రొడక్షన్ డిజైన్ ఈ విజువల్ వండర్‌కు ప్రాణం పోశాయి. స్పర్ష్ శ్రీవాస్తవ విలన్ పాత్రలో భయంకరంగా కనిపిస్తుండగా, హీరోయిన్ మీనాక్షి చౌదరి, జయరామ్ కూడా గ్లింప్స్‌లో మెరిశారు. మొత్తానికి 'వృషకర్మ' గ్లింప్స్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా ఆకాశానికి తీసుకెళ్లింది.






## అబ్బాయిల చెడ్డీ కనిపిస్తే ఓకే.. అమ్మాయిల బ్రా స్ట్రాప్ కనిపిస్తే తప్పా?

ప్రముఖ నటి వరలక్ష్మి శరత్ కుమార్ తన నటనతోనే కాదు, తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా చెప్పడంలో కూడా ఎప్పుడూ ముందుంటారు. అయితే తాజాగా వరలక్ష్మి తన అప్ కమ్మింగ్ మూవీ 'ఎస్.సరస్వతి' సినిమాతో ఆమె డైరెక్టర్ గా మారారు. ఈ చిత్రం ఫిబ్రవరి 6న విడుదల కాబోతుంది. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. అమ్మాయిల వస్త్రధారణపై సమాజం చేసే కామెంట్స్ గురించి కొన్ని ఘాటైన ప్రశ్నలు వేశారు.

'అమ్మాయిలు ఏం వేసుకోవాలి అనేది వాళ్ల బాడీ.. వాళ్ల ఛాయిస్. అబ్బాయిల చెడ్డీ కనిపిస్తే ఎవరికీ ప్రాబ్లం ఉండదు. కానీ ఒక అమ్మాయి 'బ్రా స్ట్రాప్' కనిపిస్తే ఎందుకు అంత రచ్చ చేస్తారు? అది కేవలం ఒక ఇన్నర్ వేర్ మాత్రమే కదా!' అని ఆమె ప్రశ్నించారు.

అంతేకాకుండా, మగవారి ఆలోచనా విధానంపై స్పందిస్తూ.. 'మన ఇంట్లో ఉండే అమ్మ, అక్కాచెల్లెళ్లను చూసినప్పుడు రాని చెడు ఆలోచనలు, బయట ఉన్న అమ్మాయిలను చూడగానే ఎందుకు వస్తున్నాయి?' అంటూ సూటిగా ప్రశ్నించారు.

వరలక్ష్మి చేసిన ఈ 'రా అండ్ హానెస్ట్' వ్యాఖ్యలపై నెటిజన్లు రెండుగా విడిపోయారు. కొందరు ఆమె బోల్డ్ స్టేట్‌మెంట్‌ను సమర్థిస్తుంటే, మరికొందరు విమర్శలు గుప్పిస్తున్నారు. ఏదేమైనా, వరలక్ష్మి శరత్ కుమార్ తన మాటలతో మరోసారి హాట్ టాపిక్‌గా మారారు.